నేడు పరిశ్రమలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-కడియం

మండలంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం గల యువతీ యువకుల సందేహాలు నివృత్తి చేసేందుకు అవగాహనా సదస్సును నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ కె.రమేష్ తెలిపారు. కడియం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వెలుగుబంటి రామచంద్రరావు కమ్యూనిటీ సెంటర్‌లో శనివారం ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. చిన్న, మధ్య తరహా మరియు భారీ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సీడప్ వారి సహకారంతో అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. మండలంలోని ఔత్సాహిక యువత, మహిళాశక్తి సంఘ సభ్యులు అవగాహన కార్యక్రమములో పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

కాటన్ బ్యారేజీపై పర్యవేక్షణ కరువు

- తుప్పుబడుతున్న గేట్లు
- లీకులతో వృథాగా పోతున్న నీరు
- వెలగని విద్యుత్ దీపాలు
- శిథిలమైన ఫుట్ పాత్‌లు

గేట్ల నుంచి లీకవుతున్న నీరు

చిల్లులు పడిన లాకులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఉభయ గోదావరి జిల్లాలకు సాగు, తాగునీటి ప్రదాయినిగా ఉన్న కాటన్ బ్యారేజీపై పర్యవేక్షణ కరువైంది. దీని ప్రభావం బ్యారేజీ మనుగడపై పడుతుంది. ఇప్పటికే గేట్లు తుప్పుబట్టాయి. రబ్బర్ సీల్ లేక నీరు వృథాగా పోతోంది. బ్యారేజీపై విద్యుత్ దీపాలు ఒకటి రెండు తప్ప మిగిలినవన్నీ మూలకు చేరాయి.

కాటన్ మహాశయుని కృషి మేరకు ధవళేశ్వరంలో గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించారు. అప్పటి నుంచి ఉభయ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా మారాయి. అనంతరం 1979లో నూతన ఆనకట్టను మూడు ఆర్మ్‌లుగా నిర్మించారు. ధవళేశ్వరం-పిచ్చుకలంక మధ్య ఉన్న ధవళేశ్వరం విభాగం ఆనకట్ట 1440.5 మీటర్ల పొడవున 70 గేట్లతో నిర్మించారు. పిచ్చుకలంక-బొబ్బర్లంక మధ్య ఉన్న ర్యాలి విభాగం ఆనకట్ట 884.45 మీటర్ల పొడవున 43 గేట్లతో, బొబ్బర్లంక-మద్దూరులంక మధ్య ఉన్న మద్దూరు విభాగం 469.6 మీటర్ల పొడవున 23 గేట్లతో, మద్దూరులంక-విజ్జేశ్వరం మధ్య ఉన్న విజ్జేశ్వరం విభాగం ఆనకట్ట 804.9 మీటర్ల పొడవున 39 గేట్లతో నిర్మించారు. మొత్తంగా ఈ బ్యారేజీ మొత్తం 5,837 కిలోమీటర్ల పొడవున్న విస్తరించి ఉంది. ఒక్కోగేటు 19.29X3.35మీటర్ల పరిమాణంతో 27 టన్నుల బరువును కలిగి ఉంటాయి. మొత్తంగా ఇలాంటి 175 గేట్లను అమర్చారు. తూర్పు డెల్టా కాలువ కింద 2.76 లక్షల ఎకరాలు, మధ్య డెల్టా కాలువ కింద 2.04 లక్షల ఎకరాలు, పశ్చిమ డెల్టా కాలువ కింద 5.20 లక్షల ఎకరాలు సాగులో ఉంది.

ప్రస్తుతం 175 గేట్లపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ తప్పని సరి. దీని కోసం సిబ్బందిని కూడా నియమించారు. అయితే సిబ్బంది ఉద్యోగ విరమణ పొందిన స్థానంలో కొత్తవారిని నియమించలేదు. ఫలితంగా సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రతి ఏడాది గేట్లకు తారు, పెయింట్ వేసి గ్రీజు పెట్టాల్సి ఉంది. అంతేకాకుండా గేటు దిగువన నీటి లీకేజీలను అరికట్టేందుకు రబర్ సీల్‌ను సైతం పెట్టాల్సి ఉంది. ప్రస్తుతం గేట్లకు ఇలాంటి చర్యలేవీ తీసుకోవడం లేదు. కనీసం పెయింటింగ్ కూడా వేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరాయి. కొన్న గేట్లు తుప్పుకూడా పడుతున్నాయి. రబ్బరు సీల్ లేకపోవడంతో గేట్ల దిగువ నుంచి నీరు లీకై వృథాగా పోతోంది.

శిథిలమైన లాకులు

కాటన్ బ్యారేజీ వద్ద తూరుప డెల్టా కాలువను ఆనుకుని లాకులు ఉన్నాయి. నాలుగు గేట్లను అమర్చారు. వీటి పర్యవేక్షణలోపం కారణంగా ఈ గేట్లు పూర్తిగా శిథిలమయ్యాయి. కొన్ని గేట్లు ఒరిగిపోగా మరి కొన్ని గేట్లు రంధ్రాలు పడ్డాయి. అక్కడ గేటు ఉన్నా లేకున్నా ఒకే అన్న పరిస్థితి నెలకొంది. ఇరిగేషన్ ప్రధాన కార్యాలయాలన్నీ ఉన్న ఈ ప్రాంతంలోనే లాకుల పరిస్థితి ఇలా ఉంటే దిగువన్న ఉన్న లాకుల పరిస్థితి ఏంటి? అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

చిమ్మచీకట్లో బ్యారేజీ

బ్యారేజీ పై నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. బ్యారేజీ 5.8 కిలోమీటర్ల మేర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. కాని ఎక్కడా విద్యుత్ దీపాలు వెలిగిన దాఖలాలు లేవు. దీంతో చిమ్మచీకటిలోనే బ్యారేజీ మగ్గుతుంది.

బ్యారేజీపై లైట్లు లేక కమ్మేసిన చీకటి

ప్రమాదకరంగా ఫుట్‌పాత్

బ్యారేజీపై నుంచి రాకపోకలు సాగించేందుకు రోడ్డు ఉంది. కోనసీమ ప్రాంతం నుంచి రాజమహేంద్రవరం నగరానికి రాకపోకలు సాగించాలంటే ఇదే ప్రధాన వారధి. కొన్ని ఆర్‌టిసి సర్వీసులు సైతం ఈ బ్యారేజీ పైనుంచే వెళ్తుంటాయి. ఇటీవలే శిథిలమైన రహదారిని తిరిగి నిర్మించారు. అయితే నాణ్యతాలోపం కారణంగా రోడ్డు ఇప్పటికే రాళ్లుదేరిపోయాయి. రోడ్డును ఆనుకుని ఇరువైపులా బ్యారేజీపై ఫుట్‌పాత్‌ను నిర్మించారు. ఈ ఫుట్‌పాత్‌పై కప్పురాళ్లు కొన్ని చోట్ల శిథిలమయ్యాయి. మరికొన్ని చోట్ల అసలు కప్పురాళ్లు లేవు. బ్యారేజీని తిలకించేందుకు వచ్చిన యాత్రికులు ఈ ఫుట్‌పాత్‌ల పైనుంచే వెళ్తుంటారు. శిథిలమవ్వడంతో కొంత మంది వాటిలో పడి గాయపడుతున్నారు.

శిథిలమైన ఫుట్‌పాత్

ధర్నా చేస్తున్న రైతులు

ధాన్యం డబ్బుల కోసం రైతుల ధర్నా

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైస్ మిల్లులకు ధాన్యాన్ని తోలి నెల రోజులు దాటినా నేటికీ డబ్బులు జమకాక పోవడంతో రైతులు రోడ్డెక్కారు. మండలంలోని తాడిపర్రు, ఉండ్రాజవరం, మోర్త పరిసర గ్రామా లకు చెందిన బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, పెన్నేటి బాలకృష్ణ, అక్కిన గోపాలకృష్ణ, కడలి శ్రీను, చెట్టే శ్రీనివాసు, రాఘవులు, ఈడుపుగంటి శ్రీనివాస్ ప్రసాద్ తదితర రైతులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడారు. ఏప్రిల్ నెలలో రైస్ మిల్లులకు ధాన్యం తోలామని తెలిపారు. కాని నేటి వరకూ ఒక్క రూపాయి కూడా అందలేదన్నారు. పంట పండే వరకు చేల వెంట, పంట అమ్మిన అనంతరం రైతు సేవా కేంద్రాలకు, సొసైటీలకు, రైస్ మిల్లర్లు, అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. ఈ-క్రాప్ చేసిన రైతులకు కూడా డబ్బులు ఎందుకు పడటం లేదని వారు ప్రశ్నిస్తు న్నారు. ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని చెబుతున్న నాయకుల మాటలకు, చేతలకు పొంతన ఉండట్లేదన్నారు. తమ లక్ష్యాలు పూర్తయ్యాయని, ఇక కొనుగోలు చేయలేని మిల్లర్లు, అధికారులు చెబు తున్నారని వాపోయారు. వెంటనే తమకు డబ్బులు అందించాలని, మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. అనంతరం తహ శీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్‌కు వినతిపత్రం అందిం చారు. తహశీల్దార్ మాట్లాడుతూ టార్గెట్‌కు మించి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతులకు ఎటువంటి కష్టం కలగకుండా ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరిస్తానన్నారు.

ఈ-ఆటో మేళాకు విశేష స్పందన : కమిషనర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కాలుష్య నివారణ కోసం ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఈ-ఆటో మేళాను నిర్వహించారు. బజాజ్, మహీంద్ర, ఎపి టియాగ్యో కంపెనీలకు సంబంధించిన ఈ-వాహనాలను ప్రదర్శనకు ఉంచారు. దీనికి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం ద్వారా ఎలక్ట్రికల్ వాహనాల కొనుగోలుదారులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల (త్రీవీలర్) కొనుగోలుదారులకు పిఎం ఈ-డ్రైవ్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువమంది వాహనదారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారని కమిషనర్ తెలిపారు. దీని ద్వారా ఖర్చును ఆదా చేయడంతో పాటు కాలుష్యాన్ని చాలా వరకూ నివారించొచ్చన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగంతో వాయు, శబ్ద కాలుష్యాల సమస్యకు చెక్ పెట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమలో ఆర్‌ఎంసి మేనేజర్ ఎమ్‌డి.అబ్దుల్ మాలిక్, సిఎంఎం రామలక్ష్మి, ఎఇ సంజయ్, సిఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బేడ, బుడగ జంగాలను ఎస్‌సిలుగా గుర్తించాలి

ప్రజాశక్తి - కొవ్వూరు



జవహర్‌ను సత్కరిస్తున్న బేడ, బుడగ జంగాల నాయకులు

బేడ, బుడగ జంగాలను ఎస్‌సిలుగా గుర్తించాలని ఆంధ్ర ప్రదేశ్ ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్‌ను ఆ సంఘం ప్రతినిధులు కోరారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలో జవ హర్ క్యాంప్ కార్యాలయంలో వారు కలిశారు. సమస్యలను ఆయన విన్నవించుకున్నారు. తాము వెనుకబడిన వర్గాలు అయినప్పటికీ ప్రభుత్వం తమను ఎస్‌సిలుగా పరిగణించట్లేదన్నారు. ఈ కారణంగా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ప్రభుత్వపరంగా అందించే ఎన్నో సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఎస్‌సిలుగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. వీర్లపల్లి ఏసు. కప్పిరి వెంకన్న, శివరాత్రి సీమోన్, వీర్లపల్లి సరాబంధు, కప్పిరి వెంకటేష్, కుమారి రాముడు, వీర్లపల్లి మార్క్, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్‌ను వారు శాలువా, పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. అలాగే ఎస్‌సి కమిషనర్ చైర్మన్ జవహర్‌ని పలువురు ఎస్‌సి సంఘ రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుడు ఆలూరి రాజేష్, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు భాగ్యరాజు, బేతపూడి సుధాకర్, ముదవర్తి దిలీప్, కోడూరి కోటి, నలుకుర్తి శివ తదితరులు జవహర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఎంఎల్‌ఎ చొరవతో భూ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని జగన్నాథపురంలోని గ్రామ కంఠంలో ఉన్న ఇళ్ల స్థలాలు గతంలో 22ఎలోకి మార్పు చేయడంతో ఆ భూమిలో ఉన్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ భూముల సమస్యను ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు పరిష్కరించడంపై టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ సురేష్ , పసుమర్తి గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జగన్నాథపురం గ్రామ కంఠంలో ఉన్న ఇళ్ల స్థలాలను 22ఎ కింద మార్పు చేయడంతో 100 కుటుంబాల వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇటీవల గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమంలో బాధితులు ఈ సమస్యను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన స్పందించారు. తహశీల్దార్, కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతల్లో నాయకులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల ఆవిర్భావ సభలు జరిగాయి.

రాజమహేంద్రవరం : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. బి.రాజులోవ చిత్రపటానికి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుందర్‌బాబు, బి.పవన్, ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఎస్.ఎస్.మూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు అధ్యక్షతన సభను వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడారు. సిఐటియు 1970లో మే 30న కలకత్తాలో నాటి రైల్వే సమ్మె మొదలు నేటి విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ వరకు అనేక సమరశీల ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటివరకు కార్మిక సంఘాలన్నింటినీ కలుపుకొని 21 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. సిఐటియు సమరశీల పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కార్మికుల పక్షాన కృషి చేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. 29 లేబర్ చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులపై మరింత పని భారం మోపే ప్రయత్నం చేస్తుందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. జులై 9న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.పూర్ణిమరాజు, వై.బేబీ రాణి, ఎం.వెంకటలక్ష్మి, పడాల రామకృష్ణ, సిఐటియు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు : సిఐటియు మండల కార్యదర్శి కెకె.దుర్గారావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ కార్మిక సంఘాల పెద్దన్నగా సిఐటియు ఎదిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్‌కె.ఆదాం, బాట్లింగ్ కార్మికుల ప్రెసిడెంట్ సిహెచ్.నాగేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు

రాజానగరం : దివాన్ చెరువు పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను యూనియన్ అధ్యక్షులు అక్కిరెడ్డి గణపతి జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు మాట్లాడారు. కార్మికుల పక్షాన నిఖరంగా పనిచేసే యూనియన్ సిఐటియు అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. పంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. 30 ఏళ్లుగా పనిచేస్తున్నా నేటికీ ఇఎస్ఐ సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు. కనీస వేతనాలు కల్పించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తాళ్లపూడి మంగా, వేమగిరి సతీష్, మల్లరపు వసంతాలు, నీలపు గౌరీ, మందపల్లి విజయ్, గాలంకి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో పతాకానికి సెల్యూట్ చేస్తున్న నాయకులు, కార్మికులు

కొవ్వూరు : కొవ్వూరు బుద్ధుని విగ్రహం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు, ఆర్‌టిసి బస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షులు మద్దుకూరి దొరయ్య సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బీరా రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుందర్‌బాబు సిఐటియ ఆవిర్భావం గురించి వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. ఈ కోడ్లు రద్దయ్యే వరకూ సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాణిక్‌రెడ్డి, హరిబాబు, ఉప్పె శ్రీను, మామిడి వీరబాబు, నందం కొండబాబు కార్మికులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిఐటియు ఉపాధ్యక్షులు అరుణ్

కొవ్వూరులో....

దివాన్ చెరువులో...



అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్య

ఎస్.రామదుర్గాప్రసాద్
కరస్పాండెంట్, ప్రిన్సిపల్

ప్రజాశక్తి- గోకవరం

అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే తమ ఎస్ఎంఆర్ విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లక్ష్యమని కస్పాండెంట్, ప్రిన్సిపల్ సారేపల్లి రామదుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని తంటికొండ, గోకవరం గ్రామాల్లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. 2014లో 80 మంది విద్యార్థులతో విద్యాసంస్థను ప్రారంభించామని తెలిపారు. 2025 నాటికి 600 మంది విద్యార్థులతో అంచెలంచెలుగా ఎదిగామన్నారు. విద్యను ఒక వ్యాపారంగా కాకుండా 'అందరూ బాగుండాలి అందులో మేముండాలి' అనే నినాదంతో పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామన్నారు. తంటికొండ గ్రామంలో 2014లో, గోకవరంలో 2023 నుంచి శ్రీ దాసరి వారి వీధిలో నూతనంగా నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు ప్రారంభించామన్నారు. 2025లో పదవ తరగతి వరకు తరగతులను పెంచామన్నారు. ఈ రెండు స్కూలులో సుమారు 600 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వారికి 35 మంది అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని తెలిపారు.



ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం 25శాతం సీట్లను ఉచితంగా బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు కేటాయిస్తున్నామని తెలిపారు. అబాకస్‌లో తమ విద్యార్థులు జిల్లాలో స్థాయిలో మూడు ర్యాంకులు, రాష్ట్ర స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించారన్నారు. ప్రతి సంవత్సరం ఈ విజయాల సాధన ఎస్ఎంఆర్ విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంస్థల ప్రత్యేకత అని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షలకు, సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు నవోదయకు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. విద్యతో పాటూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యోగా, కరాటే, డిజిటల్, విజువల్, ఐఐటి క్లాసులు, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిల్టర్ వాటర్ అందిస్తున్నామన్నారు. విశాలమైన ఆటస్థలం, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన తరగతి గదుల్లో బోధన సాగుతుందన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

పాఠశాల భవనం

:: పాఠశాల ప్రత్యేకతలు ::

- ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం
- ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని అలవర్చు కొనేటట్టుగా విద్యార్థులను తయారు చేయడం
- అనుక్షణం మారుతున్న శాస్త్రసాంకేతిక(కంప్యూటర్) పరిజ్ఞానంపై పూర్తి స్థాయి దృష్టి
- వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, స్టడీ అవర్స్ నిర్వహణ
- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎప్పటికప్పుడు వివిధ ప్రోత్సాహకాలు అందజేత
- నెల, వారాంతపు పరీక్షల నిర్వహణ, విద్యార్థి ప్రగతిపై తల్లిదండ్రులకు నివేదిక
- విశాలమైన తరగతి గదుల్లో, సెక్షన్‌కు 20 మంది విద్యార్థులకు బోధన
- స్పోకెన్ ఇంగ్లీషుపై వ్యక్తిగత శ్రద్ధ, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ
- విద్యార్థుల హ్యాండ్ రైటింగ్, అబాకస్‌లో శిక్షణ
- 3 నుంచి 5వ తరగతి వరకూ ఐఐటి మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో శిక్షణ
- 6వ తరగతి నుంచి ఐఐటి మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీలో శిక్షణ
- యోగా, కూచిపూడి, ఇతర నృత్యాల్లో శిక్షణ

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా జరిమానాలు విధించినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సర్కిల్ పరిధిలోని వివిధ ప్రదేశాల్లో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశామన్నారు. తాగి వాహనాలు నడుపుతున్న 12 మందిని పట్టుకుని కోర్టులో ప్రవేశ పెట్టగా వారిలో నలుగురికి ఒక్కొక్కరికీ రూ.పది వేల చొప్పున జరిమానా విధించారని, 8 మందికి 3 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్‌లో తాగుతున్న నలుగురినికోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున ఫైన్ విధించారన్నారు.

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా మాజీ సిఎం నారాయణస్వామి పుట్టినరోజు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి 78వ పుట్టినరోజు వేడుకలు స్థానిక యానాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, చెక్కల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచారు. గత కొన్ని రోజులుగా చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా ద్రాక్ష రసాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగం గణేష్, వైదాడి శ్రీనివాస్, తిరుమని అశోక్, నాగిడి విజయ్ వర్మ, హర్ష వర్ధన్ పాల్గొన్నారు.

సబ్ జడ్జిగా సుబ్రహ్మణియన్

ప్రజాశక్తి - యానాం

యానాం సబ్ జడ్జి కె.రాజమోహన్ తమిళనాడులోని నాగర్కోయిల్ కోర్టుకు రెండో అదనపు జడ్జిగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో నూతన సబ్ జడ్జిగా ఆర్.సుబ్రహ్మణియన్‌ను నియమిస్తూ మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇంతకు ముందు సైదాపేట తొమ్మిదో మెట్రోపాలిటన్ జడ్జిగా బాధ్యతలు నిర్వహించారు.

ఉత్సాహంగా యోగా సాధన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

యోగాంధ్రలో భాగంగా నగరంలోని గ్రాండ్ ట్రంక్ రోడ్‌లో జరుగుతున్న యోగా సాధన ఉత్సాహంగా సాగుతోంది. శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. 'వైద్యాధికారులు, వైద్యులు' అనే ఇతివృత్తంతో వైద్య, ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఒఎన్‌జిసి కమ్యూనికేషన్స్ అధికారి డాక్టర్ పి.రామచంద్ర యోగా సాధన చేయించారు. ముఖ్యఅతిథిగా జెసిస జి.చిన్నరాముడు హాజరై మాట్లాడారు. జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం కొనసాగుతుందన్నారు. డిఆర్ఒ సీతారామమూర్తి మాట్లాడుతూ ఏడు లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో నమోదు లక్ష్యమన్నారు. దీన్ని చేరుకునేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. జూన్ 1న సరస్వతి ఘాట్‌లో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె.రమేష్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి పి.కాజియా, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా టూరిజం అధికారి ఎం.వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

వెల కట్టలేనిది విద్య : ఆదినారాయణ

ప్రజాశక్తి - నిడదవోలు

జీవితంలో చదువు చాలా ప్రాముఖ్యమైందని, దానికి వెల కట్టలేమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలులో శుక్రవారం హోప్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టులో కిడ్స్ క్యాంపులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ చూపుతూ ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. చదువు పట్ల అశ్రద్ధ చూపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ విద్య సమాజంలో విలువలను నేర్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా కిడ్స్ క్యాంపులో పాల్గొన్న సుమారు 150 మంది చిన్నారులకు భోజనాలు, గిఫ్ట్ బాక్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర కుమార్, ప్రసన్న రాజు, చర్చి పేట యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కడియం రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి-కడియం

జూన్ 1వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు కడియం రైల్వే గేటును మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. కడియం రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతుండడంతో కడియం నుంచి రాజవోలు వెళ్లే వాహనదారులు, కడియం ఆవ ప్రాంతం పొలాలకు వెళ్లే రైతులు రాకపోకలకు ప్రత్యామ్నాయం చూసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

యోగాంధ్ర కోసం ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

యోగాంధ్ర కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కలెక్టర్లతో యోగాంధ్ర, పీఎం సూర్య ఘర్, పర్సెప్షన్ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి ఎస్ చిన్న రాముడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్తా చాటుతున్న సర్కారు విద్యార్థులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతి విద్య సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.సక్సేనరాజు తెలిపారు. ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉండ్రాజవరంలోని శ్రీమతి మల్లిన వెంకట నరసమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కరెళ్ళ నవ్యశ్రీపద్మ 600 మార్కులకు 571 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 560 మార్కులతో సత్యవాడ పాఠశాల విద్యార్థిని కె.కుసుమ ద్వితీయ స్థానం, 558 మార్కులతో కె.సూర్యతేజ మూడో స్థానంలో నిలిచాడని తెలిపారు. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. 2025 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 66.95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుండి 465 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 308 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎస్‌కె.మాణిక్యాల రావు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలూ తమ పాఠశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఉచిత మధ్యాహ్న భోజనం, యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టులు, బ్యాగులు, పుస్తకాలు, స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.

పాఠశాల భవనం

విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్ఒ వాటర్ ప్లాంట్, డైనింగ్ హాల్ ఉన్నాయన్నారు.

పాఠశాల ఆవరణ1లో మంచి వాతావరణాన్ని కల్పించేందుకు వివిధ రకాల పచ్చని చెట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక స్టడీ హాల్, విద్యార్థుల ప్రతి కదలికనా మోనిటర్ చేసేలా సిసి కెమెరాలను ఏర్పాటు చేవామన్నారు. చదువు మాత్రమే కాకుండా విద్యార్థులకు అవసరమైన విశాలమైన ఆటస్థలం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటివి పాఠశాల ప్రత్యేకతలన్నారు. ఈ పాఠశాలలో ఎన్‌సిసి కూడా ఉందన్నారు. విద్యార్థులతో వారానికి రెండు రోజులు యోగా సాధన చేయిస్తామన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఇంటింటికీ తిరిగి చిన్నారులను పాఠశాలల్లో చేర్పించేలా కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం తెలిపారు. రెండు సంవత్సరాలుగా తమ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా ఇంగ్లీష్ మీడియం, రెండు గ్రూపులతో, హై స్కూల్ ప్లస్ మహిళా కళాశాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

హెచ్ఎం కెఎస్‌కె మాణిక్యాలరావు

టాయిలెట్లు

ఆటస్థలం

నీరుగారుతున్న 'స్వచ్ఛాంధ్ర'

▸ ఎక్కడికక్కడ చెత్త పోగులు ▸ మురుగునీటిలోనే తాగునీటి పైపులైన్లు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు, నెలకో నినాదంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వ ఆశయం గ్రామాధికారుల నిర్లక్ష్యంతో నీరు గారుతోంది. మండలంలోని దమ్మెన్ను గ్రామమే దీనికి నిదర్శనం.ప్రధాన రహదారికి ఓవైపు 'ఇచ్చట చెత్త వేయరాదు' అనే హెచ్చరిక బోర్డు ఉన్న చోటనే చెల్లాచెదురుగా చెత్తన నిలిచిపోయింది. దళితుల కాలనీల్లో మురుగునీరు రోడ్లపై పారుతోంది. పైపులైన్లు పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. కొన్ని కోట్ల కలుషితమవుతుంది. ఓవైపు కరోనా తరుముకొస్తుందన్న వార్తలు వెలువతున్నప్పటికీ గ్రామంలోని పారిశుధ్యం మాత్రం మెరుగు పడట్లేదు. డ్రెయినేజీలు, మురుగునీటి గుంతల్లో కనీసం బ్లీచింగ్ కూడా కనిపించని పరిస్థితి. గ్రామ పంచాయతీకి చేరువలోనే మోటారు పిచ్చి మొక్కలతో నిండిపోయింది. చెత్త నుంచి సంపద తయారీ కోసం ఏర్పాటు చేసి కేంద్రాలు అలంకార ప్రాయంగానే మిగిలాయి. స్వచ్ఛ సంకల్పం కోసం ఏర్పాటు చేసిన రిక్షాలు మూలన పడి ఉన్నాయి. శ్మశానానికి వెళ్లే దారిలోని ఎస్‌సి పేటలో ఏర్పాటు చేసిన పైపులైను పగిలిపోయింది. లీకులపై పలుమార్లు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని స్థానికులు ఈతకోట సత్తియ్య, గడ్డం లక్ష్మి, కొల్లి వెంకటలక్ష్మి తదితరులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డు వద్దే పేరుకుపోయిన చెత్త

సారా రహిత మండలంగా ఉండ్రాజవరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాటు సారా రహిత రాష్ట్రంగా చేయుటకు చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఉండ్రాజవరం మండలాన్ని సారా రహిత మండలంగా ప్రకటించారని నిడదవోలు ఎక్సైజ్ సిఐ ఆర్.జయరాంసతీష్ శుక్రవారం తెలిపారు. మండలంలో గతంలో నాటు సారా కేసులు నమోదైన తాడిపర్రు, మోర్త, దమ్మెన్ను, ఉండ్రాజవరం గ్రామాలను సి. కేటగిరీ గ్రామాలుగా వర్గీకరించామన్నారు. గతంలో నాటు సారాయి కేసుల్లో నిందితుల ప్రస్తుత స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రెండేళ్ల కాలంలో ఈ గ్రామాల్లో సారా కేసులు నమోదు కాలేదన్నారు. సారా నిందితులు ఇతర వృత్తులకు మారారన్నారు. దీంతో ఉండ్రాజవరం మండలాన్ని నాటు సారా రహిత మండలంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, ఎక్సైజ్ ఎస్ఐ జెఎన్ఎస్ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గోకవరం

ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో విద్యుత్ సదుపాయం అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గోకవరం ఎపిఇపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ.78వేల వరకూ సబ్సిడీ అందిస్తుందన్నారు. అంతే కాకుండా స్థానిక బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి లోన్ సదుపాయం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ పథకం కోసం వివరాలకు స్థానిక విద్యుత్ కార్యాలయంలో గానీ 1,912 కాల్ సెంటర్‌ను గానీ సంప్రదించాలని ఆయన కోరారు.

సామర్లకోటలో సమ్మె శిబిరం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

24వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి- పెద్దాపురం, సామర్లకోట

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె పెద్దాపురంలో శుక్రవారం 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 24 రోజులుగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే తమ సమస్యలను సానుభూతితో పరిశీలించి తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ప్రసాద్, బాసిన భద్ర రావు, ఆకుల రామకష్ణ, ఒ.సోనియా, ఎస్‌కె.బషీర్, నాలం శివకుమార్, అయ్యప్ప స్వామి, సుంకర సత్తిరాజు, గుడిసి నాగేశ్వరరావు, మలిపెద్ది వీరభద్రరావు, మహాపాతిన అరుణ్ కుమార్, తూతిక సాయి, బొమ్మన రవికుమార్, బొప్పే భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు

సామర్లకోట తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె పై వెనక్కి తగ్గేది లేదని సామర్లకోట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 24 వ రోజుకు చేరింది. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో కార్మికులు, నాయకులు మాట్లాడుతూ, సాంకేతిక నిపుణత కలిగిన కార్మికులకు రూ.29,200, నాన్-టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, 15 ఏళ్లకుపైగా సేవ చేసిన వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియారిటీ ప్రకారం వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు, హెచ్ఆర్ పాలసీ అమలుపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకులు మేడిపోయిన రమణ, రత్నరాజు, రమేష్, కురుకూరి మురళీకష్ణ, చిక్కాల నాగార్జున, ఉండవల్లి రామరాజు, సత్యనారాయణ, భూదేవి, వెంకటేశ్వరరావు, స్వామి, చంద్రు రాజేష్, వారా సన్నీ బాబు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వంతెన పైనుంచి వస్తున్న ఇసుక లారీ

వంతెనకు పొంచి ఉన్న ముప్పు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

నిడదవోలు మండలం సమిశ్రగూడెం పశ్చిమ డెల్టా కాలువపై ఆంగ్లేయులు 1932లో నిర్మించిన అతి పురాతన వంతెనకు భారీ వాహనాలతో ముప్పు పొంచి ఉంది. ఆ కాలంలో బాటసారుల, చిన్నచిన్న వాహనాల రాకపోకల నిమిత్తం ఈ వంతెనను నిర్మించారు. ప్రస్తుతం కాలం మారడంతో భారీ వాహనాలు సైతం ఈ వంతెనపైనుంచే రాకపోకలు సాగిస్తున్నాయి. దీని వల్ల వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇసుక లారీలు సైతం ఈ వంతెనపై నుంచి రాకపోకలు సాగించడంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి తాడేపల్లిగూడెంకు తక్కువ సమయంలో వెళ్లాలంటే ఈ వంతెనే ప్రధానం. ఉభయగోదావరి జిల్లాలను కలిపే ఈ వారాధి నిర్వహణపై స్వయంగా మంత్రి దుర్గేష్ సైతం స్పందించారు. భారీ వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాని అధికారులను ఆదేశించారు. దీంతో భారీ వాహనాలు వెళ్లకుండా ఇనుప గడ్డర్‌ను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణా లోపం కారణంగా ఈ గడ్డర్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పాడైంది. గతంలో అది కారుపై పడింది, ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనంపై పడంతో భార్యాభర్తలు ప్రమాదానికి గురయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి గడ్డర్‌ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని, పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. పర్యవేక్షణ లోపం కారణంగా 2018లో నిడదవోలు చిన్న కాశి రేవు వద్ద ఉన్న పురాతన వంతెనపై నుంచి రాత్రి వేళల్లో భారీ వాహనాల వెళ్లడంతో కూలిపోయింది. ఈ ఘటన నుంచి అయినా గుణపాఠం నేర్చుకుని పురాతన వంతెనను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

NAME CHANGE

I, AMMATI JAGADEESH, S/o. Apparao, previously called AMMATI JAGADEESWARARAO, Resident of 2-60/1, Venkatapuram, N.Suravaram Post, Tuni Mandal, East Godava District, 533401, AP., I have changed my name from **AMMATI JAGADEESWARARAO** (Old Name) to **AMMATI JAGADEESH.** (New Name). Hence forth I will be called as **AMMATI JAGADEESH** S/o. Apparao, for all purposes.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామానికి చెందిన పోలం సూర్యకాంతం, W/o. నూకరాజు అను నాకు సర్వే నెంబర్ 323/2 లో 0.33 సెంట్లు భూమి కలదు. ఆ భూమికి సంబంధించిన దస్తావేజులను తీసుకుని గుర్రంపాలెం గ్రామం నుండి జగ్గంపేటకు ది. 27-05-2025వ తేదీన ఆటోలో వస్తుండగా పోవడం జరిగింది. ఆ **దస్తావేజు నెంబర్ 1435/2014.** ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్సుకు అందించగలరు.

పోలం సూర్యకాంతం
గుర్రంపాలెం, జగ్గంపేట మండలం
సెల్: 9704815482

లింక్ డాక్యుమెంట్ పోయినవి

కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామానికి చెందిన బొంగరాల పార్వతి ఆమె తల్లి రెడ్డి సత్యవతి కి చెందిన **దస్తావేజు నెంబర్ 4743/1982.** సర్వే నెంబర్ 121, 100 గజాల డాబా ఇల్లు గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ది. 02-5-2025వ తేదీన రంగంపేట మండలం, వడిశలేరు నుండి కోటపాడు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరు.

రెడ్డి సత్యవతి
సెల్: 9573809807

Notice to the J.Dr. Under Order 5 Rule 20 CPC
In the Court of the Principal Senior Civil Judge, Rajahmundry
E.P. No. 31/2024
O.S. No. 169/2009

Between:
Jupudy Madhu Babu, S/o. late Venkateswara Rao, Hindu, aged 60 years, Business and Resident of Jupudivari Street, Rajahmundry ...*DHr/ Defendant*
AND
Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Hindu, aged 68 years, and resident of D.No. 76-1-9, Gandhipuram, Rajahmundry ...*JDr/ Plaintiff*
Notice to JDr:
Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Resident of D.No. 7-1-9, Gandhipuram, Rajahmundry.

పై నంబర్ కేసులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు అమలుకు Substituted Service నిమిత్తం ఈ పేపర్ ద్వారా పబ్లికేషన్ ఆర్డర్ వేసినారు. కావున పై నంబర్ కేసులో మీరు **ది. 02-7-2025న పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ అభ్యంతరాలను దాఖలు చేయని ఎడల మిమ్ములను పిలిచి Exparte చేయుదురు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

APPANA VENKATESWARA RAO
Advocate for the DHr
Rajahmundry, Cell: 9246651550

In the Court of the Ist Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 663/2024

Between:
Medapati Rama Reddy ...*Plaintiff*
AND
Jakka Veera Venkata Satyanarayana and Another ...*Defendants*
To:
D-1: Jakka Veera Venkata Satyanarayana, S/o. Venkata Rao, aged 53 years, D.No. 6-28, Peddada, Pedapudi Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 16-6-2025వ సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వెంకటరెడ్డి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9247790975

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా 9వ అ॥ జిల్లా జడ్జి, రాజమండ్రి కోర్టులో
I.A. 1408/24
O.S. 136/12

Between:
Vattikuti Satya Sairam Prasad, S/o. late Appa Rao, D.No. 2-109, Kadiyam (M) ...*Petitioner*
AND
To:
Koppula Rajasekhara Reddy, S/o. Seshi Reddy, D.No. 9-159, Kadiyam, Kadiyam Mandal.
...*1st Respondent*

పై నెంబరు పిటిషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం **19-6-2025కి వాయిదా అయి వున్నది.** అందు విషయమై మీకు ఏమయినా ఆక్షేపణలు వున్నచో వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(By Order Court)
మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
రాజమండ్రి అడ్వకేట్స్,
30-5-2025 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 5/2024, O.S. 85/2022

Between:
Vasamsetti Venkata Rao ...*DHr*
AND
Kollipara Krishna Kishore, S/o. Nagayya, Hindu, Business, age 43 years, D.No. 6-75, Mummidivaram, Mummidivaram (M), Dr. B.R.A.K.Dist., ...*JDr*

ఈ నెంబరు E.P. లో పై Dhr, JDr పై దావా చేసి డిక్రీ పొంది JDr కి చెందిన ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని వేలమునకు తీసుకుని వచ్చుచున్నారు. సదరు వేలం **ది. 16-06-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 గంటల** నుండి జరుగును. వేలంలో పాల్గొని పాట పాడుకోదలచినవారు వాయిదా తేదీన శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై పాట పాడుకోవచ్చును. మిగతా వివరముల కొరకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి నజారత్ ఆఫీస్ నందు అడిగి తెలుసుకొనవలెను.

SCHEDULE

Dr. B.R.Ambedkar Konaseema District, erstwhile East Gogdavari District, Mummidivaram Sub Registry, Mummidivaram Mandal, Mummidivaram Village, Mummidivaram Gram Panchayat area,

Item No-1: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 Western side an extent of Ac. 0.01 cent out of Ac. 0.02 cents out of Western side ac. 0.39 out of Ac. 1.44 1/2 cents in bounded by:
EAST: Site of Bokka Jagannadham etc. - 20.3 ft. **SOUTH:** Site of Bokka Hema Kumari - 23 ft. **WEST:** 18 feet road - 17 ft. **NORTH:** Irrigation Bodi - 24 ft.

Item No-2: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 an extent of Ac. 0.04 cent out of western side Ac. 0.39 cents out of Ac. 1.44 1/2 cents is bounded by:
EAST: Land of Grandhi Veerraju - 48.6 ft. **SOUTH:** Site of Matsa Majji Gouwri - 37 ft. **WEST:** 18 feet road - 42.6 ft. **NORTH:** Site of Bokka Hemakumari - 39.6 ft.

The above Item No. 1 and 2 total an extent of Ac. 0.05 cents of site with all easementary rights, passage rights etc., therein in this, undivided 1/2 share of defendant i.e., Ac. 0.02 1/2 cents out of Ac. 0.05 cents.

DHr's Value : Rs. 4,00,000-00
Amin Value : Rs. 15,00,000-00

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
చింతపల్లి అజయ్‌కుమార్
ముమ్మిడివరం అడ్వకేట్, టి.టి.ఆర్.నగర్
27-5-2025 ముమ్మిడివరం

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
E.P. 36/2024
O.S. 28/2023

Between:
రొక్కం నరసింహారావు ...*DHr*
మరియు
పైలా గోవిందరాజులు ...*JDr*

పై నెంబరు గల E.P. పిటిషన్‌లో డిక్రీ బాకీ సొమ్ము వసూలు నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన JDr యొక్క E.P. పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన తెలిపిన కోర్టు వారి సమక్షంలో **ది. 26-06-2025వ తేదీన ఉదయం గం॥ 10.30** ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. పాట షరతులను కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి

A - SCHEDULE

East Godavari District, Kadiam Sub - Registry, Rajamahendravaram Rural Mandal, Bommuru Gram Panchayath, Bommuru Village, Nannaraju Nagar layout situated in R.S. No. 54 in a total extent of Ac. 8.24 cts. in the plots of the layout plan New D.No. 102-5-185 nearby No. 4 including the plot old D.No. 5-199 in extent of 480 sqys, plots approved by Bommuru Gram Panchayat, Stilt+G+2 Lakshmi Residency Residential Group house building bounded by:
EAST: Plot No. 5 site - 70 ft. **SOUTH:** 12 ft. wide road - 61.9 ft. **WEST:** Koppisetti Satish Chandra Plot No. 3 site - 70 ft. **NORTH:** 12 ft. wide road - 619 ft.
With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,

B - SCHEDULE

The above said A Schedule total 480 sqys in the name of Lakshmi Residency compriges stilt+G+2 constricted group house building in such as group floor South East Corner 1000 sft (including stair case balconies, car parking and common areas) the following boundaries are Flat No. 103.
EAST: Open to Sky. **SOUTH:** Open to Sky. **WEST:** Stair case, main enterence, common corridor. **NORTH:** Common wall between this Flat and Flat No. 104
There are boundaries between 1000 sft of Flat No. 103.
With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,
Value of the A and B Schedule Property Rs. 20,00,000/-
DHr విలువ : రూ. 20,00,000/-
అమీనా విలువ : రూ. 30,00,000/-
మార్కెట్ విలువ : రూ. 19,00,000/-
JDr విలువ : ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి ఆర్డరు మేరకు)
K.VISHNU PRIYA
Advocate, D.No. 69-7-1/A
Bhaskar Nagar
Rajahmundry Rajahmundry
Dt:30-5-25 Cell: 93984 04352